క్లుప్తంగా

ఫొటోగ్రాఫర్‌కు సన్మానం



నర్సంపేట : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ సయ్యద్ జావిద్‌ను ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరగాని దుర్గేశ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గట్ల అమరేందర్ మాట్లాడారు. హిందువులు, ముస్లింలు ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ సభ్యులను పండుగల సందర్భంగా కులమతాలకు అతీతంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తక్కళ్లపల్లి సోమేశ్వర్, దొంతి సంతోశ్ గౌడ్, బండారి సురేశ్, బేతి విశ్వబంధు, అలంపెల్లి నరేశ్, కుసుమ శంకర్, తాటికొండ శివ, బేతి కన్నయ్య, ఆకుల రాజు, బానోతు వెంకన్న, నరేందర్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



చెన్నారావుపేట : రంజాన్ సందర్భంగా స్థానిక మసీదులో పేద ముస్లింలకు మజీద్–ఏ–మహమ్మదీయ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ అయ్యూం, ఇమామ్ మహమ్మద్ ఎజాజ్ గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హనుమకొండ జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ యాసిన్, హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ గౌస్ పంపించిన 30 చీరలు, 20 లుంగీలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రఫీ, మండల కోఆప్షన్ సభ్యుడు గఫ్ఫార్, వహీద్ పాల్గొన్నారు.

విరాళం



పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో చేపట్టిన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి వెంకటమ్మ స్వామిరావు దంపతులు రూ.5,116, ఎర్రబెల్లి సరిత ఎర్రబెల్లి దేవేందర్ రావు జ్ఞాపకార్థం రూ.25 వేలు, సుంకిశాల అనిత తిరుపతిరావు దంపతులు రూ.20 వేల విరాళం అందజేశారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యకాస ఆవిర్భావ వేడుక



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) 78వ ఆవిర్భావ వేడుక నిర్వహించారు. సంఘం జెండాను మండల అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కోడెం అయిలోని, కొంగర నర్సింహస్వామి, నారాయణ, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పని చేసుకున్న హారికను ఆత్మహత్యాయత్నం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, నాయకులు గురువారం వేర్వేరుగా కలిసి పరామర్శించారు. ఎలాంటి సమస్యలున్నా ఆత్మహత్యకు యత్నించడం సరికాదన్నారు. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, యూత్ కాంగ్రెస్ మొలకల మురళి, యూటీఎఫ్ నాయకులు సదాశివరెడ్డి, రామ్మోహన్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాస్, అశోక్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి...



గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరకట్ల సాయిను అతడి నానమ్మ ఇటీవల మృతి చెందిన సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గురువారం పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, కొండేటి కొమురారెడ్డి, ఎంపీటీసీ గోపాల్, ప్రభాకర్, నర్సింహ, కేపీ.రాజు, కాడాలి రాజు, రమేశ్, రాంబాబు, వెంకటేశ్వర్ రావు, ముదిగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : ప్రార్థన చేస్తున్న ముస్లింలు



వర్ధన్నపేట : జామా మసీదులో..



రాయపర్తి:మాజీ సదర్‌ను సత్కరిస్తున్న ముస్లింలు



ఘనంగా రంజాన్ పండుగ

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గవ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మసీదుల్లో, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజుల కఠోర ఉపవాస దీక్షలకు ముగింపుగా పండుగను ఆనందోత్సవాల మధ్య చేసుకున్నారు. అలాయ్ బలాయ్ చెబుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన చేశారు. మతగురువు సయ్యద్ అన్వర్ ఖురాన్ చదివి వినిపించారు. అనంతరం ముస్లింలు పరస్పరం అలాయ్ బలాయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి రాజు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

రాయపర్తి : మండల కేంద్రంలో ఔరంగజేబు పాలనలో నిర్మించిన చారిత్రక కట్టడమైన విద్యానగర్ మసీద్‌లో రంజాన్ వేడుకలు నిర్వహించారు. మండలంలోని రాయపర్తి, పెర్కవేడు, కాట్రపల్లి, కొండూరు, కొలన్‌పల్లి, గన్నారం, తిర్మలాయపల్లి తదితర గ్రామాలకు చెందిన ముస్లింలు విద్యానగర్ మసీదులో ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో మజీద్–ఏ–నూర్, అలంగిరి మసీదుల సదర్‌లు హుస్సేన్, అమ్జద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన చేశారు. మత పెద్దలు ఖురాన్ బోధించారు.

పర్వతగిరి : మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని నిర్వహించారు. వడ్లకొండలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం మత గురువును సన్మానించారు.



చెన్నారావుపేట : నమాజ్ చేస్తున్న ముస్లింలు



దుగ్గొండిలో..



సంగెం : చింతలపల్లి ఈద్గాలో..



పర్వతగిరి : వడ్లకొండలో..

సంగెం : మండలంలోని చింతలపల్లి, గవిచర్ల ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, నాయకులు ఇస్మాయిల్, ఖాజాపాషా, సాదిక్ అలీ, సలీమ్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని ఖానాపురం, బుధరావుపేట, అశోక్‌నగర్, తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుక నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సుభాన్ బీ మౌలానా, నాయకులు నేలమారి నాగరాజు, వడ్డె రాజశేఖర్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

చెన్నారావుపేట : మండలవ్యాప్తంగా ముస్లింలు మసీదుల్లో, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు. మత పెద్దలు ఖురాన్‌ను బోధించారు. అనంతరం నమాజ్ చేశారు. పేదలకు జకాత్ పేరిట దుస్తులు, డబ్బులు, పాయసాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో మజీద్–ఏ–మహ్మదీయ మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ అయ్యూం, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ గఫార్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని దుగ్గొండి, మందపల్లి, రేబల్లె, తదితర గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేశారు. పలువురు తమ పెద్దల పేరుతో అన్నదానం, వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు అన్వర్, జమాలుద్దీన్, పాషా, రాజా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.



సంగెం : గవిచర్ల ఈద్గాలో..



రాయపర్తిలో..



ఖానాపురంలో..

ఉద్యమ బిడ్డను ఆశీర్వదించండి..

- ఆరు గ్యారంటీలతో గొయ్యి తవ్వుకున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకం
- బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్



గిర్నిబావిలో మాట్లాడుతున్న బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్

దుగ్గొండి : నిఖార్సయిన ఉద్యమబిడ్డను.. ఆశీర్వదించండి మీకు అండగా ఉంటానని బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ అన్నారు. గిర్నిబావిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మక్క, కొమ్మాల జాతరలు ముగిశాయి.. తెలంగాణలో బీజేపీ జాతర మొదలైందని తెలిపారు. ఎంపీగా అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. టీఆర్ఎస్‌లో టీ తొలగించడంతో ఉద్యమకారుల తల తీసినట్లు అయిందని, బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకమని తెలిపారు. ప్రాంతీయ పార్టీలో ఉంటూ ఎంపీగా జాతీయ పార్టీతో పోరాడి అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. అందుకు నేడు మంత్రిగా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు సాక్ష్యం అన్నారు. నాడు నర్సంపేట ప్రజలు 74 వేల ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. ఫలితంగా పాకాల, రామప్ప, లక్నవరం సరస్సులకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చానని, ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు వేసిన ఓటు రాముని బాణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. తాను పార్లమెంట్‌లో 120సార్లు మాట్లాడి 42 ప్రశ్నలు వేశానని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ తన గొయ్యి తాను తీసుకుందని విమర్శించారు. దేశాభివృద్ధి, సుస్థిరపాలన అందించిన ప్రధాని మోదీకే జనం జైకొడుతున్నారని, 400 సీట్లలో మహబూబాబాద్ ఒకటిగా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ నూకల వెంకటనారాయణరెడ్డి, నియోజకవర్గ నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, కంభంపాటి పుల్లారావు, గడ్డం ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, ఏరుకొండ కరుణాకర్,మోకిడే ప్రభాకర్, అన్న లింగన్న పాల్గొన్నారు.

సత్వరమే నీటి సమస్యకు పరిష్కారం



పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సాక్షి ఎఫెక్ట్..

నర్సంపేట : పట్టణంలోని 8వ వార్డులో తాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. 'పట్టణంలోని తాగునీటికి తండ్లాట' శీర్షికతో 'సాక్షి'లో గురువారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మున్సిపల్ అధికారులు 8వ వార్డును సందర్శించి నీటి సమస్య ఎదుర్కొంటున్న కుటుంబాలతో మాట్లాడారు. అనంతరం పనులను చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడారు. 24 గంటల్లో కొత్త లైన్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. 75 మీటర్ల పొడవుతో మిషన్ భగీరథ పైపులైన్‌కు అనుసంధానం చేసి నీటిని అందిస్తామని తెలిపారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఏఈ, మిషన్ భగీరథ అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి



నర్సంపేట : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాజు

నర్సంపేట : దేశ స్వాతంత్య్రం కోసం ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) సాగించిన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. పట్టణంలో ఆ సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పతాకాన్ని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లక్క రాజు ఆవిష్కరించగా ముఖ్యఅతిథిగా బాబు ప్రసంగించారు. దేశ స్వాతంత్య్ర ఉద్యంలో సంఘం కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించి సమరశీల పోరాటాలు నిర్మించిందని తెలిపారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడి భూసంస్కరణల చట్టాన్ని సాధించిన చరిత్ర సంఘానికే దక్కుతుందని చెప్పారు. బూర్జువా పాలకుల మోసపూరిత విధానాల వల్ల దేశంలో దశాబ్దాలుగా వ్యవసాయం రైతులకు భారంగా మారుతోందని ఆందోళన వెలిబుచ్చారు. రైతులు పెట్టుబడులు సైతం గిట్టుబాటు కాక కుటుంబాలను పోషించలేక, అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి నెలకొందన్నారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను భూములకు దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రైతులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ, నాగమణి, వెంకన్న, విలియం కేరి, అనిల్, రజిత, ప్రియాంక, రాణి, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండల కేంద్రంలో ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరగోని శంకరయ్య ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చుక్క మౌళి, మడ్డి రాజారాం, చుక్క శోభ, కోట సారయ్య, జంగ్లీ హేమలత, కూరపాటి అన్నపూర్ణ, కోట దేవయ్య, జయ, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘననివాళి



నర్సంపేట : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని కిషన్, నాయకులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. పట్టణంలోని నెహ్రూ సెంటర్‌లో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక కోకన్వీనర్ తడుగుల విజయ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజని కిషన్, టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, వేదిక కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, కోకన్వీనర్ ప్రణయ్‌దీప్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు, డీబీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బాబు నివాళులర్పించారు.

సంగెం : మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి పూలమాల వేసి నివాళులర్పించారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పూలే చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఈదునూరి యాకయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ హితకారిణి సేవా సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఆ సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.

రాయపర్తి : రాయపర్తిలో పూలే చిత్రపటానికి అన్ని కుల సంఘాల నాయకులు నివాళులర్పించారు.

గీసుకొండ : మండలంలోని మనుగొండలో పూలే విగ్రహానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్ నివాళులర్పించి మాట్లాడారు.

చెన్నారావుపేట : మండలంలోని చెన్నారావుపేట, లింగగిరి గ్రామాల్లో ఎంసీపీఐ (యూ) మండల కార్యదర్శి జన్ను రమేశ్, అంబేద్కర్ యూత్ సభ్యులు మాదారపు రఘు, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పూలే చిత్రపటానికి దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజగోపాల్

ఖానాపురం : రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సీఐ రాజగోపాల్ కోరారు. మండలంలోని అశోక్‌నగర్‌లోని పోలింగ్ బూత్‌లను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన వారికి ఓటేసేలా ప్రభుత్వం అవగాహనా సదస్సులు నిర్వహిస్తోందని, అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఘర్షణలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా ఎంతటి వారికైనా కఠిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు. అర్హులందరూ ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమకు సరైన పాలన అందించగల నాయకులను ఎన్నుకునేలా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో నూరు శాతం ఓట్లు పోలయ్యేలా ప్రజలు చైతన్యవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఖాతా అశోక్, బర్ల ప్రకాష్, అరూరి రాజేష్, కంజర్ల సన్నీ, నరేష్, గుండపు రవితేజ, నాయిని రంజిత్, కత్తెరసాల కార్తీక్, ఎండీ హలీల్‌పాషా తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, సీనియర్ నాయకుడు దండు కిషన్, బీజేవైఎం వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ గుండపు యుగంధర్ పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగశాయిపేటకు చెందిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఇన్‌స్పెక్టర్ మల్లయ్య కథనం ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన మచ్చ కుమారస్వామి కుమారుడు రాజు (20) బుధవారం ఉదయం పని ఉందని ఇంటి నుంచి వెళ్లి సాయంత్రమైన తిరిగి రాలేదు. తెలిసిన బంధువులు, స్నేహితులు ఇళ్లల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. రాజు తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

శ్రీరామనవమి కరపత్రం ఆవిష్కరణ

ఖిలా వరంగల్ : శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 17న వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రాంతంలోని విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో జరగనున్న శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని గురువారం ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని కోరారు. కల్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విలాసాగర్ కుమారస్వామి, చలమల సత్యనారాయణ, రవికుమార్, కర్నె వాసుదేవ్, గన్నోజు రుక్మాచారి , సీహెచ్ జగదీశ్వర్, సదానందం, సంజు బండారి భాస్కర్ సాంబార్ రమేష్, బిల్లా ప్రభాకర్, కొమురవెళ్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాకే ఎన్నికలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజారాం

నల్లబెల్లి : గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాకే సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పులు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టగా వడ్డీలు సైతం భారీ పెరిగి పోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు సిద్దురి రత్నాకర్ రావు, చీకటి ప్రకాశ్, లావుడ్యా తిరుపతి, మామిండ్ల మోహన్‌రెడ్డి, ఊరటి అమరేందర్, ఫూల్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు వక్కల చంద్రమౌళి, జాటోత్ తిరుపతి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

చెన్నారావుపేట : ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమెంట్ గురువారం ప్రకటించారు. అధ్యక్షుడిగా పానుగంటి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా చిలువేరు యాకోబ్, ప్రధాన కార్యదర్శిగా మైదం మాణిక్యం, కార్యదర్శిగా కల్లెపాక ఎల్లస్వామి, అధికార ప్రతినిధిగా అమబ్బదాసి భాస్కర్, కార్యదర్శిగా మాదాసి శంకర్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలిగా మాదాసి లత, ఉపాధ్యక్షురాలిగా పైస రజిత, మట్టెవాడ రజిత, మంజుల ఎన్నికైనట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధం

చెన్నారావుపేట : ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పాపయ్యపేటకు చెందిన భూక్య ఈర్య, శంకర్, తిమ్మరాయినిపహాడ్‌కు ఆరోగ్యం తిమ్మరాయినిపహాడ్ శివారులో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. ఓ రైతు తన భూమిలోని మొక్కజొన్న చొప్పకు నిప్పటించగా మంటలు వ్యాపించి మొక్కజొన్న పంటకు అంటుకున్నాయి. సుమారు రూ.2.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు.

షార్ట్ సర్క్యూట్‌తో..

ఖానాపురం : షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన మండలంలోని కొత్తూరులో చోటు చేసుకుంది. వివరాలిలా.. కొత్తూరుకు చెందిన జాటోతు రాజేంద్రప్రసాద్, భద్రు మొక్కజొన్న పంట సాగు చేశారు. వాటి పంటపై నుంచి విద్యుత్ లైన్ ఉంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుని మొక్కజొన్న పంటలో మంటలు చెలరేగాయి. దీంతో 2.20 ఎకరాల్లో కోతకు వచ్చిన మొక్కజొన్న పంట దగ్ధమైంది.